


On the occasion of International Girl Child Day on 11.10.2022, Our College UGC Women's Studies Centre & National Service Scheme combinedly organised a Rally was held in One Town, Vijayawada with Girl Students at 9.20 AM.

Sri P.L.Ramesh, Vice Principal in his message stressed the importance of girl child




in nation building. Dr.M.Venkateswara Rao, Vice-Principal in his message stated that there should be no discrimination of girl child in family and society. Dr.G.Krishnaveni, IQAC Co-ordinator, stated that the importance of empowering the girl child by developing self-confidence for better society. Smt. M.Lakshmi Prasanna, UGC Women's Studies Centre Co-ordinator stated that, theme of International Day of Girl Child is "OUR TIME IS NOW – OUR RIGHTS, OUR FUTURE", and it is the responsibility of every person in developing gender equality in the society. Sri V.Seshagiri, NSS Programme Officer in his message stated that, now a days women are playing key role in all fields so we have to encourage girl child for national development. Our College Women staff members also participated in this rally. Nearly 400 girl students participated in this Rally.

## PHOTO CLIPS OF RALLY









## NEWSPAPER CLIPPINGS

ఆంధ్రజ్యోతి

...గరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.




ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినులు

### బాలికా వివక్షను విడనాడాలి

● కేబీఎన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమేష్

**వన్‌టౌన్, అక్టోబరు 12:** సమాజంలో నేటికీ బాలికా వివక్ష కొనసాగుతుండడం విచారకరమని కేబీఎన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్ అన్నారు. బాలికా వివక్షతను విడనాడాలని, దేశాభ్యున్నతికి బాలికాభివృద్ధి అవసరమని తెలిపారు. కళాశాల జాతీయ సేవా పథకం, ఉమెన్స్‌స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం బాలికాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన బాలికల అవగాహనా ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికల వికాసానికి ప్రభుత్వం అమలు పరిచే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ఐక్యూ ఏసీ కన్వీనర్ డాక్టర్ జి కృష్ణవేణీ మాట్లాడుతూ, మహిళలపట్ల జరుగుతున్న వివక్షతపై మరింత చర్చ జరగాలన్నారు. బాలికా సంరక్ష ణ ఆవశ్యకతను చాటి చెబుతూ చేపట్టిన ర్యాలీ వన్‌టౌన్ వీధుల్లో సాగింది. కళాశాల మరో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీవోలు వీఎస్‌రావు, డి.పవన్‌కుమార్, ఎన్.వెంకటేశ్వరరావు, ఉమెన్స్ స్టడీ సెంటర్ కన్వీనర్ ఎంఎల్ ప్రసన్న పాల్గొన్నారు.

Date: 13/10/2022, Edition: NTR VIJAYAWADA(NTR VIJAYAWADA DISTRICT), Page: 7
Source : https://epaper.andhrajyothy.com

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం




### కెబిఎన్ విద్యార్థుల ర్యాలీ

**ప్రజాశక్తి–వన్‌టౌన్:** కెబిఎన్ కళాశాల జాతీయ సేవా పథకం, ఉమెన్స్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహనా ర్యాలీ, సదస్సు బుధవారం నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన కేబీఎన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పిఎల్ రమేష్ మాట్లాడుతూ సమాజంలో నేటికీ బాలికల పట్ల వివక్ష కొనసాగుతుందన్నారు. బాలికల వికాసానికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా ప్రజల ఆలోచనల్లోనూ మార్పు రావాలన్నారు. బాలికలు సమాజంలో మరింత అభివద్ధి సాధించేందుకు అందరూ తోడ్పాటునందించాలన్నారు. కళాశాల ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ జీ.కష్ణవేణి మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల కొనసాగుతున్న వివక్షతపై మరింత చర్చ జరగాలన్నారు. అందులో భాగంగానే బాలికా దినోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీవోలు వీ.ఎస్.రావు, డి.పవన్‌కుమార్, ఎన్.వెంకటేశ్వరరావు, ఉమెన్స్ స్టడీస్ సెంటర్ కన్వీనర్ ఎం.ఎల్. ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

### బాలికల ప్రగతితోనే దేశాభివృద్ధి

**చిట్టినగర్, న్యూస్‌టుడే :** సమాజంలోని బాలికలు చక్కటి ప్రగతి సాధించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని కేబీఎస్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పీఎల్. రమేష్ అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్, ఉమెన్స్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ, సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఇప్పటికీ బాలికలపై వివక్షత కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బాలలైనా, బాలికలైనా ఒకటేననే దృక్పథంతో ఉండాలన్నారు. బాలికల వికాసానికి ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎం.వెంకటేశ్వరరావు, ఐక్యూఏసీ కన్వీనర్ కృష్ణవేణి, ఉమెన్స్ స్టడీస్ సెంటర్ కన్వీనర్ ఎం.లక్ష్మీప్రసన్న, ఎన్ఎస్ఎస్ పీవోలు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన ప్రదర్శనలో విద్యార్థినులు

Date : 13/10/2022 EditionName : ANDHRA PRADESH
( AMARAVATI NTR ) PageNo : 06

ఆంధ్రప్రభ

భక్త బృందం మూడు రోజులుగా శాస్త్రోక్తంగా ఉత్తర

పూజల్లో పాల్గొన్నారు.




# బాలికల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

**వన్ టౌన్, అక్టోబర్ 12 (ప్రభన్యూస్):** సమాజంలోని బాలికలు చక్కని అభివృద్ధిని సాధించినప్పుడే ఆ దేశాభ్యున్నతి సాధ్యమవుతుందని కేబీఎన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్ అన్నారు. ఆ కళాశాల జాతీయ సేవా పథకం, ఉమెన్స్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహనా ర్యాలీ, సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని ప్రారంభించిన పీఎల్ రమేష్ మాట్లాడుతూ సమాజంలో నేటికీ బాలికల పట్ల వివక్షత కొనసాగుతుందన్నారు. ఆడపిల్ల పుట్టడం వలన ఏదో నష్టం జరిగిపోతుందనే భావజాలం ఇంకా సమాజంలో బలంగా ఉందన్నారు. ఆ అనుమానాల నుంచి సమాజం బయటకు రావాలన్నారు. బాలలైన, బాలికలైనా ఒకటేనన్నారు. బాలికల వికాసానికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా ప్రజల ఆలోచనల్లోనూ మార్పు రావాలన్నారు. బాలికలు సమాజంలో మరింత అభివృద్ధిని సాధించేందుకు అందరూ తోడ్పాటునందించాలన్నారు. కళాశాల ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ జీ కృష్ణవేణి మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల కొనసాగుతున వివక్షతపై మరింత చర్చ జరగాలన్నారు. అందులో భాగంగానే బాలికా దినోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ విధమైన కార్యక్రమాల అవశ్యకతను అందరూ తెలుసుకోవాలన్నారు. చుట్టు పక్కల సమాజాన్ని జాగృతం చేయాలన్నారు. అనంతరం పాతబస్తీ వీధుల మీదుగా విద్యార్థినుల ర్యాలీ ముందుకు సాగింది.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీవోలు వీ ఎస్‌రావు, డీ పవన్‌కుమార్, ఎన్ వెంకటేశ్వరరావు, ఉమెన్స్ స్టడీస్ సెంటర్ కన్వీనర్ ఎంఎల్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

Date: 13/10/2022, Edition: Vijayawada, Page: 2
Source : https://epaper.prabhanews.com/

# బాలికా వికాస ప్రాధాన్యంపై ర్యాలీ

**వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ):** సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలికల వికాసానికి ప్రాధాన్యత నివ్వాలని కాకరపర్తి భావనారాయణ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్ అన్నారు. ఆ కళాశాల జాతీయ సేవా పథకం, ఉమెన్స్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహనా ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని ప్రారంభించిన పీఎల్ రమేష్ మాట్లాడుతూ సమాజంలో నేటికీ బాలికల పట్ల వివక్షత కొనసాగుతుందని చెప్పారు. ఆడపిల్ల పుట్టడం వలన ఏదో నష్టం జరిగిపోతుందనే భావజాలం ఇంకా సమాజంలో బలంగా ఉందన్నారు. ఆ అనుమానాల నుంచి సమాజం బయటకు రావాలన్నారు. బాలలైన, బాలికలైనా ఒకటేనని తెలిపారు. బాలికల వికాసానికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని పేర్కొన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మారుతున్న కాలానుగుణంగా ప్రజల ఆలోచనల్లోనూ మార్పు రావాలన్నారు. బాలికలు సమాజంలో మరింత అభివృద్ధిని సాధించేందుకు



ర్యాలీ చేస్తున్న విద్యార్థినులు

అందరూ తోడ్పాటునందించాలన్నారు. కళాశాల ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల కొనసాగుతున్న వివక్షతపై మరింత చర్చ జరగాలన్నారు. అందులో భాగంగానే బాలికా దినోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. అనంతరం పాతబస్తీ వీధుల మీదుగా విద్యార్థినుల ర్యాలీ ముందుకు సాగింది. మరో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీవోలు వీఎస్‌రావు, డి.పవన్‌కుమార్, ఎస్.వెంకటేశ్వరరావు, ఉమెన్స్ స్టడీస్ సెంటర్ కన్వీనర్ ఎంఎల్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సాక్షి విజయవాడ సిటీ Thu, 13 October 2022
https://epaper.sakshi.com/c/70504475